నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 | సంచిక: 31 | బుధవారం, 01 జూలై 2026 | పేజీలు - 8 | వెల : 3/-




## వ్యర్థాల నిర్వహణపై..
# కమిషనర్లకు శిక్షణ

### హాజరైన రాష్ట్రంలోని 15 మున్సిపాలిటీల అధికారులు




**వాస్తవ తెలంగాణ** పురపాలక సంఘాల్లో నిర్మాణ కూల్చివేత వ్యర్థాల నిర్వహణపై రాష్ట్రంలోని మున్సిపల్ కమిషనర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం మంగళవారం హనుమకొండ లో ప్రారంభమైంది. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, అడ్మినిస్ట్రేటివ్ స్టాప్ కాలేజ్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో హనుమకొండ సమీకృత కలెక్టరేట్ భవనంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ,రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆస్కీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ బి.జనార్దన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్ పాయ్, కమిషనర్ టి వెంకన్న ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్రంలోని పదిహేను మున్సిపాలిటీలకు చెందిన కమిషనర్లు ఇంజనీర్లు టౌన్ ప్లానింగ్ అధికారులు పారిశుద్ధ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# రేవంత్.. రైతు ద్రోహి

### 30 నెలల్లో రైతులకు రూ.30 వేల కోట్లు ఎగవేత

- సభల పేరుతో నాటకాలు.
- రైతు రుణ మాఫీతో కూడా రైతుల గొంతుకోత
- చారాణ ఇచ్చి బారాణా ఎగవేసిన ఘనుడు
- ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శలు

30 నెలల పాలనలో రూ.30 వేల కోట్ల రైతుభరోసా నిధులను ఎగ్గొటారని, పైగా సభల పేరుతో నాటకాలు ఆడుతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఏకంగా నాలుగు సార్లు రైతు భరోసా నిధులను ఎగ్గొట్టిన రైతు ద్రోహి రేవంత్ అని ఆరోపించారు. హైదరాబాద్ శిల్ప కళా వేదికలో సీఎం రేవంత్ రైతు భరోసా నిధులనువిడుదల చేయనున్న క్రమంలో ప్రభుత్వంపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.




### కేటీఆర్ పోస్ట్ ఇలా..

'మీ 30 నెలల ముదనష్టపు పాలనలో దాదాపు రూ.30 వేల కోట్ల రైతు భరోసా ఎగ్గొట్టడమే కాకుండా మళ్లీ సభల పేరిట నాటకాలు ఆడటానికి ఏమాత్రం సిగ్గనిపిస్తలేదా? గత రెండున్నరేళ్లలో ఎగ్గొట్టిందే ఎక్కువ అని 70 లక్షల మంది రైతులు శాపనార్థాలు పెడుతుంటే.. ఆశీర్వాద సభల పేరిట డ్రామాలా? కేవలం ఒక్క బటన్ నొక్కి వేయాల్సిన రైతుభరోసాకు కూడా బహిరంగ సభ పెట్టే.. నీ పీఆర్ స్టంట్లు చూసి రైతులు అసహ్యించుకుంటున్నారు. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా నాలుగుసార్లు రైతుభరోసా ఎగ్గొట్టిన మీ ద్రోహాన్ని రైతులు మరిచిపోతారని అనుకోవడం మీ అవివేకమే.

### ముక్కునేలకు రాయాలని..

ప్రతి ఎకరానికి ఏడాదికి రూ.15 వేలు ఇస్తానని గ్యారెంటీల గారడీ చేసి, చివరికి ఉన్నది ఊడగొట్టే దుస్థితి తెచ్చినందుకు ముందు ముక్కు నేలకు రాయాలి. అరకొరగా ఒకటి, రెండు ఎకరాలకు వేసినట్టు చేసి చేతులు దులుపుకుంటున్న మీ పాపం మిమ్మల్ని నిరంతరం శాపంలా వెంటాడటం ఖాయం. ఇప్పటికే రూ.50 వేల కోట్లతో చేయాల్సిన రెండులక్షల రుణమాఫీని, చారాణా కూడా చేయకుండా అధికారంలోకి రాగానే అన్నదాత గొంతుకోశావు. 72 సార్లు నీ ఢిల్లీ టూర్లకు, పనికిరాని ఈ పబ్లిక్ మీటింగ్‌లకు పెడుతున్న కోట్ల రూపాయల ఖర్చును ఆదాచేసి ఉంటే రైతులకు పెట్టుబడి సాయం దక్కేది. రాష్ట్ర వ్యాప్తంగా యూరియా దొరకక అల్లాడుతున్న అన్నదాతల కష్టాల నుంచి అటెన్షన్ డైవర్షన్ చేసే ఈ దిక్కుమాలిన చర్యలు ఏమాత్రం పని చేయవని గుర్తుపెట్టుకో. కేంద్రం ఎంత కొంటే అంతే కొంటామని పంట కొనుగోళ్ల బాధ్యత నుంచి పూర్తిగా తప్పుకున్న మీ చేతకానితనాన్ని చూసి అన్నదాతలు పట్టలేని కోపంతో రగిలిపోతున్నారు.

### రైతు బాంధవుడిగా కేసీఆర్

కేసీఆర్ టంచన్‌గా 11 సార్లు, రూ.73 వేల కోట్లను నేరుగా రైతుల ఖాతాలో వేసి రాష్ట్రంలో వ్యవసాయ విప్లవానికి నాంది పలికారు. పదేళ్లు పండగలా సాగిన వ్యవసాయాన్ని దండగలా మార్చి, రైతుకు వెన్నుపోటు పొడుస్తున్న మీ దుర్మార్గాన్ని అన్నదాతలు ఎన్నటికీ క్షమించే ప్రసక్తే లేదు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో రైతు బాంధవుడిగా కేసీఆర్ నిలిచి ఉంటే.. మీరు ఎప్పటికీ రైతు ద్రోహిగానే మిగిలి ఉంటారని గుర్తుపెట్టుకోండి' అంటూ ఎక్స్‌లో కేటీఆర్ పోస్ట్ చేశారు.




# రెండెకరాల రైతుకే.. నేడు పంట సాయం

రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్(వానాకాలం) సీజన్‌లో రైతులకు అందించే రైతుభరోసా ఆర్థికసాయం మంగళవారం సాయంత్రం శిల్పాకళా వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేయనున్నారు. మొదటిరోజు 41.37 లక్షల మంది రైతుల ఖాతాలోకి రూ.2482.02కోట్లు జమ కానున్నాయి. ఒక ఎకరం వరకు భూమి కలిగిన 14.65 లక్షల మంది రైతుల కోసం రూ.878.94 కోట్లు, రెండు ఎకరాల వరకు భూమి కలిగిన 26.72లక్షల మంది రైతుల కోసం రూ.1,603.08 కోట్లు ప్రభుత్వం విడుదల చేయనుంది. ఈ సీజన్‌లో 73.32 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు దశలవారీగా పంపిణీ చేయనున్నట్టు వ్యవసాయశాఖ తెలిపింది. కొత్తగా పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు జులై 5లోపు సమీప వ్యవసాయ విస్తరణాధికారిని పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్ వివరాలు అందజేస్తే చివరిరోజు వారికి పెట్టుబడి సాయం అందనుంది. **వాస్తవ తెలంగాణ**

## రేవంత్ చేతుల మీదుగా ఖాతాల్లో జమ

- దీనికోసం రూ.2,482.02 కోట్లు విడుదల
- లబ్ధి పొందనున్న 41.37 లక్షల మంది రైతులు
- నెల రోజుల్లో విడతల వారీగా ఏడున్నర ఎకరాల రైతులకు నిధులు

### వర్షా ల కారణంగా ఖమ్మం సభ రద్దు

కాగా, రాష్ట్ర ప్రభుత్వం మొదట ఖమ్మం జిల్లా మధిరలో రైతుభరోసా ప్రారంభించాలని నిర్ణయం తీసుకోగా వర్షాల కారణంగా అక్కడ సభ రద్దయింది. సభ నిర్వహించే పరిస్థితి లేకపోవడంతో సభలో మార్పు జరిగింది. ప్రభుత్వం చింతకాని మండలం జగన్నాథపురంలో రైతు ఆశీర్వాద సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసింది. దాదాపు లక్ష మందితో సభ నిర్వహించాలని ఏర్పాట్లు చేశారు. రెండు రోజులుగా కురుస్తున్న భారీవర్షాలకు సభా ప్రాంగణంలో వరద నీరు చేరింది. సభ నిర్వహించేందుకు అనుకూలంగా లేదని భావించిన ప్రభుత్వం జగన్నాథపురంలో రద్దుచేసి హైదరాబాద్‌కు వేదిక మార్చింది.

### రైతు వేదికల్లో పాల్గొనాలి: తుమ్మల

వర్షాల కారణంగా ఖమ్మం జిల్లాలో నిర్వహించాల్సిన రైతు ఆశీర్వాద సభ వేదికను మార్చినట్టు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నేటి సాయంత్రం హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. ఈ సభ ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి రైతుభరోసా నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభిస్తారని వెల్లడించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చే 2500 మంది రైతులు పాల్గొంటారని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, రైతు సంఘాల ప్రతినిధులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు సమీప రైతు వేదికలకు చేరుకుని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## భూపాలపల్లి జిల్లా ఆసుపత్రిలో..
# ఎమ్మారై సేవలు ప్రారంభం

- వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**వాస్తవ తెలంగాణ** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రూ.12.50 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేసిన ఎమ్మారై యంత్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. జిల్లా ప్రజలకు ఆధునిక వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఎమ్మారై యంత్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ఇకపై క్లిష్ట వైద్య పరీక్షల కోసం ఇతర జిల్లాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోనే నాణ్యమైన ఎమ్మారై పరీక్షలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం అవసరమైన సౌకర్యాలను కల్పిస్తోందని, ఆసుపత్రి అభివృద్ధికి మరిన్ని చర్యలు చేపడతామని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటిండెంట్ డా.రాజేంద్ర ప్రసాద్ , డిప్యూటీ సూపరిడెంటెంట్ డా. వెంకటరత్నం, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ ,మున్సిపల్ కౌన్సిలర్లు , డీసీసీ అధ్యక్షులు బట్ట కరుణాకర్ పాల్గొన్నారు.




# కొడంగల్ లో నకిలీ ఓట్లతోనే సీఎం గెలుపు

(మిగతా 4లో..)

# నాగారం లో ముప్పు శ్రీనివాస్ రెడ్డి అద్వర్యంలో సమస్యల పరిష్కారానికి డి సి వాణి రెడ్డి కి వినతి..



**ఘాట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా ఘాట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ పరిధిలోని సాయిధరణి నగర్ ఫేజ్--2 కాలనీ వాసులు, నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ. వాణి రెడ్డి కి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కాలనీలోని రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుద్ధ్యం తదితర సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు గొలుసుల శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ ఎర్రా వేణుగోపాల్, జనరల్ సెక్రటరీ బి. శ్యామ్, జాయింట్ సెక్రటరీ బాతుల బ్రహ్మయ్య, పెద్దలు ఎం.వి. రమణ పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు 12 సైకిళ్ల పంపిణీ చేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి..





**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ ప్రతినిధి :–** నిజాంపేట్ మండల పరిధిలోని నందిగామ ప్రభుత్వ పాఠశాలకు పరిసర గ్రామాల నుంచి ప్రతిరోజూ కాలినడకన వచ్చి చదువుకుంటున్న పేద విద్యార్థుల ఇబ్బందులను గుర్తించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి. తిరుపతి రెడ్డి మంగళవారం 12 మంది విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ ద్వారా రవాణా సమస్యలు తగ్గడంతో పాటు సమయం ఆదా అవుతుందని అన్నారు. అలాగే విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేందుకు ఇది ప్రోత్సాహకరంగా ఉంటుందని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో బడి మానేసే (డ్రాపౌట్) విద్యార్థుల సంఖ్యను తగ్గించడంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు షీ టీం నిరంతర పహారా

**జూన్‌లో 71 మందికి కౌన్సెలింగ్..**
**12 ఈ–పెట్టీ కేసులు నమోదు.**
**జిల్లావ్యాప్తంగా 42 అవగాహన కార్యక్రమాలు.**




**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :–** మహిళలు, బాలికల భద్రతకు మెదక్ జిల్లా షీ టీం నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. జూన్ నెలలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మహిళలను వేధిస్తున్న 71 మందిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని కౌన్సెలింగ్ నిర్వహించగా,12 మందిపై ఈ–పెట్టీ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా 42 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మహిళల భద్రత, షీ టీం సేవలు, సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. వేధింపులకు గురైన మహిళలు, బాలికలు వెంటనే షీ టీం లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని, ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ పేర్కొన్నారు.

# ప్రభుత్వం విద్యార్థులకు బకాయి పడ్డ ఫీజు రి ఎంబర్స్ మెంట్ ఫీజులను తక్షణమే చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘంలు ధర్నా









**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఐ బి నుండి విద్యార్థులతో కలిసి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ తో వెళ్లి ధర్నా నిర్వహించడం జరిగినది అనంతరంవిద్యార్థుల కలిసి కలెక్టర్ కార్యాలయం లోవినతిపత్రం ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు ప్రభు గౌడ్ మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వము విద్యార్థులకు బకాయి పడ్డ ఎనిమిది వేల కోట్ల ఫీజు రి ఎంబర్స్ మెంట్ ఫీజులను వెంటనే చెల్లించి విద్యార్థులను ఆదుకోవాలని కోరినారు కాలేజీలు విద్యార్థుల ఫీజు బకాయిల కింద సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు దానివలన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు చేజారి పోతున్నాయి మరియు చాలామంది ఉన్నత విద్యలకు దూరమవుతున్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్వతి కృష్ణ కార్యదర్శి ముత్యాన్ని శేఖర్ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున్ పాటిల్ ఉపాధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర అధికార ప్రతినిధి కుమ్మరి సాయిలు కోశాధికారి కె సుధాకర్ గౌడ్. సలహాదారులు కరణ్ జిత్ సింగ్ కార్యదర్శులు శ్రీనివాస్ ప్రవీణ్ గౌలిశ్వర్ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు సాయి భాష మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు వడ్ల లత అధికార ప్రతినిధి మంగ గౌడ్ కార్యదర్శి వీరమని నాయి బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులుఅనూప్ ముదిరాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ వంశీ పటేల్ జిల్లా ఉపాధ్యక్షులు అభినవ్ మహేష్ యాదవ్ హనుమంతు నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నాగభూషణం మరియు వివిధ కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జోనల్ కమిషనర్ రాధిక గుప్తాతో మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి సమావేశం. పలు సమస్యలపై వినతి

**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం ఉమ్మడి చర్లపల్లి డివిజన్‌లోని పలు సమస్యల పరిష్కారం కోరుతూ మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మంగళవారం జోనల్ కమిషనర్ రాధిక గుప్తా ని కలిసి వినతి పత్రం సమర్పించారు.

**ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు:** 1. పార్కుల అభివృద్ధి: రామకృష్ణ నగర్, చిన్న చేరపల్లి, వి ఆర్ కాలనీ, విద్యా మారుతి నగర్, వెంకట్ రెడ్డి నగర్, ఆఫీసర్స్ కాలనీ, లక్ష్మీ నగర్ పార్కుల డెవలప్మెంట్ పనులు త్వరగా చేపట్టాలి. 2. కమ్యూనిటీ హాల్: బుడగ జంగం కమ్యూనిటీ హాల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలి. 3. దోమల నివారణ: దోమల బెడద ఎక్కువగా ఉందని, కొత్త ఫాగింగ్ మిషన్లు



మంజూరు చేయాలి.

4. రోడ్ల మంజూరు: బి.ఎన్.రెడ్డి కాలనీలోని కచ్చా రోడ్లన్నింటికీ శాంక్షన్ ఇచ్చి, సీసీ రోడ్లు వేయాలి.
5. శానిటేషన్ సిబ్బంది: శానిటేషన్ సిబ్బంది కొరత ఉందని గతంలోనే తెలియజేశామని, వారి సంఖ్య పెంచాలని కోరారు.
6. రాంకీ సంస్థ: రాంకీ సంస్థ సిబ్బంది సరిగా స్పందించడం లేదని, సేవలు మెరుగుపరచాలని తెలిపారు. 7. వర్షాకాల సన్నద్ధత: రానున్న వర్షాకాలం దృష్ట్యా హైడ్రా సిబ్బంది వాటర్ లాగింగ్ పాయింట్లను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్నారని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. జోనల్ కమిషనర్ రాధిక గుప్తా సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని బొంతు శ్రీదేవి యాదవ్ తెలిపారు.

# "సర్" ప్రక్రియ పారదర్శకంగా సాగేలా చూడాలి :పర్యవేక్షించినా వజ్రేష్ యాదవ్, మందుముల పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం భారత ఎన్నికల సంఘం చేపట్టిన "సర్" సాఫీగా సాగేలా చూడాలని జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ పేర్కొన్నారు.ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ తో కలిసి మంగళవారం ఉమ్మడి కాప్రా డివిజన్ పరిధిలోని సాయి బాబా నగర్ బూత్ నెంబర్-34,35,36,37,38 లో విస్తృతంగా పర్యటించి క్షేత్ర స్థాయిలో "సర్" ప్రక్రియ తీరును పరిశీలించారు. కాలనీలలో విధులు నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారులను (బీఎల్ఓలు) కలిసి 'సర్' ప్రక్రియ ఏ విధంగా జరుగుతోంది, నమోదు మరియు మార్పుల ప్రక్రియ ఎక్కడివరకు వచ్చింది, ప్రజల నుంచి ఎలాంటి స్పందన వస్తోంది అనే విషయాలను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిజమైన ప్రతి ఓటరుకు ఈ ప్రక్రియతో అన్యాయం జరుగకుండా చూడాలని , ఎలాంటి లోపాలు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని బీఎల్ఓలకు సూచించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంటింటికీ తిరుగుతున్న బూత్ స్థాయి అధికారులను (బీఎల్ఓలను) కలిసి, సాయి బాబా నగర్‌లో సర్వే ఏ విధంగా జరుగుతోందో అడిగి



తెలుసుకున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది సామాన్యుడికి ఉన్న అతిపెద్ద ఆయుధమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ శ్రేణులు ఈ ప్రక్రియలో పూర్తి బాధ్యతతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ద్వారా అర్హులైన, నిజమైన ఒక్క ఓటరు పేరు కూడా పొరపాటున ఓటర్ల జాబితా నుండి తొలగిపోకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి అక్రమాలు, బోగస్ ఓట్లు లేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఈ సవరణ ప్రక్రియ జరగాలని డిమాండ్ చేశారు. ఓటర్ల సవరణ లేదా కొత్తగా నమోదు చేసుకునే ప్రక్రియలో సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారికి సులభంగా అవగాహన కల్పించేలా మన బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఎల్ ఏ లు) సహాయపడాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కాప్రా డివిజన్ అధ్యక్షులు నాగ శేషు ,కాప్రా మాజీ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి ,రాజేందర్ ,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, జిల్లా కార్యదర్శి ఆడెపు శ్రీను, జిల్లా కార్యదర్శి మారుళి, జగదీష్, రాకేష్ యాదవ్, ప్రదీప్, సిద్ధిఖీ సత్యనారాయణ, శ్రీహరి, టిల్లు, రియాజ్, మల్లా రెడ్డి, నాగరాజు, మనోజ్, చోటు భయ్యారీఫ్, షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# జొన్నల కొనుగోలు చేయాలని రైతులతో కలసి మెదక్ కలెక్టరేట్ వద్ద ధర్నా

## రైతులు పండించిన ప్రతి పంటను కొనుగోలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి





**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** జొన్నలు పండించిన రైతులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదని, రైతులు పండించిన ప్రతి పంటను కొనుగోలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని,అధికారులు స్పష్టమైన హామీ ఇచ్చే వరకు కలెక్టరేట్‌ను వీడబోమని, ప్రభుత్వం స్పందించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వంటావార్పు చేపట్టి రైతుల తరపున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని మాజీ డిప్యూటీ స్పీకర్ ఏం పద్మ దేవేందర్ రెడ్డి హెచ్చరించారు.మెదక్ జిల్లా రామాయంపేట మండలంలోని దంతేపల్లి, కాట్రియల, పర్వతాపూర్, కిషన్ తండా, జామ్లా తండా గ్రామాలకు చెందిన రైతులు జొన్నల కొనుగోలును వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట బైఠాయించి మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి రైతులతో కలసి ధర్నా నిర్వహించి సంఘీభావం ప్రకటించారు. జొన్నలను కొనుగోలు చేసిన అనంతరం మట్టి పెల్లలు ఉన్నాయనే కారణంతో మార్క్‌ఫెడ్ అధికారులు తిరిగి వెనక్కి పంపడాన్ని నిరసిస్తూ రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు ఎంతో కష్టపడి పండించిన జొన్నలను ప్రభుత్వం కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఇప్పటికే కొనుగోలు చేసిన జొన్నలను నాణ్యత పేరుతో, మట్టి పేల్లలు ఉన్నాయనే సాకుతో తిరిగి రైతులకే అప్పగించడం వల్ల రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు తెలియజేసినట్లు తెలిపారు. మార్క్‌ఫెడ్ అధికారులు జొన్నలను తిరిగి పంపిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. జొన్నల కొనుగోలుపై అధికారులు స్పష్టమైన హామీ ఇచ్చే వరకు కలెక్టరేట్ కార్యాలయం నుంచి కదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల నుంచి జొన్నలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, ప్రభుత్వం స్పందించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట వంటావార్పు కార్యక్రమం నిర్వహిస్తూ రైతుల పక్షాన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ... ఈ ఏడాది జొన్న పంట సాగు చేసిన రైతులు మార్కెట్‌లో సరైన ధర లేక, ప్రభుత్వ కొనుగోళ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతులు పండించిన ప్రతి పంటను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. మట్టి పేల్లలు ఉన్నాయనే కారణంతో జొన్నలను తిరస్కరించడం సమంజసం కాదన్నారు. గతంలో మొలకలు వచ్చిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, అదే విధంగా జొన్నలను కూడా వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.జొన్నల కొనుగోలులో జరుగుతున్న జాప్యం వల్ల రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారని, ప్రభుత్వం ఇకనైనా స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.అనంతరం మార్క్‌ఫెడ్ డిఎం, బాలకృష్ణ డిఆర్ఓ అంబదాస్ జొన్నలు కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ ధర్నాలో వివిధ గ్రామాలకు చెందిన రైతులు, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ అరేళ్ళ.మల్లికార్జున్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్.కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు చౌదరి. సుప్రభాత రావు,రామాయంపేట మున్సిపల్ కౌన్సిలర్ చౌదరి చరిత, బిఆర్ఎస్, నాయకులు ఎస్కే అహ్మద్. ఉమామహేశ్వర్, శ్యామ్,స్మోకింగ్, నవీన్,దోమకొండ శ్రీను,అస్నుద్దిన్, విజయ భాస్కర్ రెడ్డి సత్యపాల్, కిషన్ బాబు సంతోష్ శ్రవణ్ గౌడ్ మహేష్ శ్రీకాంత్, నర్సింగరావు, మెదక్ పట్టణ నాయకులు లింగారెడ్డి ప్రభు రెడ్డి,మోచి. కిషన్, ఇందాద్, సాయి, కిరణ్,ఎంబీపూర్ మహేష్, స్వామి నాయక్,వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచ్ లు,తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకటేశం సేవలు చిరస్మరణీయం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ హుస్సేన్



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్:** మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పదవీ విరమణ పొందిన కే. వెంకటేశం సేవలు చిరస్మరణీయమని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ హుస్సేన్ అన్నారు. మంగళవారం నిర్వహించిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ఆయన విద్యా, పరిపాలనా సేవలను ప్రశంసిస్తూ, కళాశాల అభివృద్ధికి వెంకటేశం అందించిన సేవలను గుర్తు చేశారు.ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన కే. వెంకటేశం మాట్లాడుతూ..మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేయడం తన జీవితంలో మరపురాని అనుభూతిగా నిలిచిందన్నారు. బోధనతో పాటు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల సహకారాన్ని ఎప్పటికీ మరువలేనని, కళాశాలకు తాను జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొన్నారు.స్టాఫ్ క్లబ్ సమన్వయకర్త డాక్టర్ నాగేందర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సింహారెడ్డి, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొని వెంకటేశంను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# సత్యనారాయణ కాలనీ సంక్షేమనికి యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ కృషి..

-సమస్యల పరిష్కారానికి శ్రీనివాస్ రెడ్డి కృషి..

-పాల్గొన్నా టిజిఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి..



**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ లో సత్యనారాయణ కాలనీ యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్యనారాయణ కాలనీలో విద్యుత్ వైర్లకు తగులుతున్న చెట్ల కొమ్మల ట్రిమ్మింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, టి.జి.ఎస్. నాగారం అధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, బద్రు నాయక్ (సత్యనారాయణ కాలనీ అసోసియేషన్ ట్రెజరర్), సూర్య చంద్రశేఖర్ (ఉపాధ్యక్షులు), జి. సాయిలు (ఉపాధ్యక్షులు), ఉమా శంకర్, టీడీపీ సీనియర్ నాయకులు, అలాగే కాలనీవాసులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కాలనీలో భద్రతను దృష్టిలో ఉంచుకొని చేపట్టిన ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ సత్యనారాయణ కాలనీ యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన రాజయ్య నాయక్ సేవలు చిరస్మరణీయం: రవి రాజ్ రాథోడ్



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం యాదాద్రి భువనగిరి జిల్లా టిజీ ఆర్టిసి (పూర్వపు ఏపీఎస్ఆర్టీసీ)లో డ్రైవర్‌గా తన విధులను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు, కార్మిక నాయకుడిగా ఎన్నో సంవత్సరాల పాటు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడిన బట్టు రాజయ్య నాయక్ రిటైర్మెంట్ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జనసేన నాయకుడు న్యాయవాది రవి రాజ్ రాథోడ్ మాట్లాడుతూ, "రాజయ్య నాయక్ గారి వంటి వ్యక్తులు సమాజంలో చాలా అరుదుగా కనిపిస్తారు. ఆయన కేవలం ఒక ఉద్యోగిగా మాత్రమే కాకుండా, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. ఉద్యోగ జీవితమంతా నిబద్ధత, నిజాయితీ, సేవా భావంతో పనిచేసి సహచర కార్మికులకు అండగా నిలిచారు. కార్మికుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన ఆయన సేవలు చిరస్మరణీయమైనవి" అని కొనియాడారు.అలాగే సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ రాజయ్య నాయక్ చురుకుగా పాల్గొంటూ ప్రజలకు సేవలు అందించారని, ఆయన రిటైర్మెంట్ ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, సమాజ సేవకు మాత్రం ఇది కొత్త ఆరంభమని రవి రాజ్ రాథోడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ బంజారా మిషన్ ఇండియా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మురళి నాయక్, ఏ డి సి రాములు నాయక్ , కంట్రోలర్‌తో పాటు పలువురు కార్మిక నాయకులు, ఆర్టీసీ సిబ్బంది, అభిమానులు పాల్గొని రాజయ్య నాయక్‌కు ఘన సన్మానం నిర్వహించారు.

# రోడ్డు, డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని జె సి సంచిత్ గంగ్వార్ ముప్పు రామారావు ఆధ్వర్యంలో వినతి..





**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ దమ్మాయిగూడ లో రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనుల కోసం జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ కు ముప్పు రామారావు. , మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి తో కలిసి వినతి పత్రం అందించారు. అనుశక్తి కాలనీ నివాసితులు, జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ (ఐఏఎస్) ని కలిసి, ఈ క్రింది కాలనీలలో పెండింగ్‌లో ఉన్న రోడ్డు, భూగర్భ డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని కోరారు.అనుశక్తి నగర్ కాలనీ, ఖుషీ గార్డెన్, ప్రగతి నగర్ కాలనీ రోజ్ ఫ్రైడ్ కాలనీ, ఎం.బి.ఆర్ కాలనీ, శివానంద పురి కాలనీ ఖుషీ గార్డెన్ ఎక్స్‌టెన్షన్ ఈ ప్రతినిధి బృందం దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పౌర సమస్యలను వివరించి, నివాసితుల ప్రయోజనం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు.జోనల్ కమిషనర్ ఈ సమస్యలను పరిష్కరిస్తామని, పెండింగ్‌లో ఉన్న రోడ్డు, భూగర్భ డ్రైనేజీ పనులను వీలైనంత త్వరగా చేపడతామని ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు.

# కొడంగల్ లో నకిలీ ఓట్లతోనే సీఎం గెలుపు

**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** సీఎం రేవంత్ రెడ్డి.. కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నకిలీ ఓట్లు, కర్నాటక ఓటర్లతో గెలిచారని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. 22 వేల దొంగ ఓట్లు, 11 వేల మంది కర్నాటక ఓటర్ల సాయంతో ఆయన గట్టెక్కారని ఎద్దేవా చేశారు. ఏడాదిన్నర కాలంలో బోధన్ నియోజకవర్గంలో 7 వేల ఓట్లు తీసేస్తే.. కొడంగల్ నియోజకవర్గంలో 800 ఓట్లు మాత్రమే తీసేశారని తెలిపారు. సర్ పై అనేక అనుమానాలున్నాయనీ, వాటిపై కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టతనివ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం వద్ద అంతర్రాష్ట్ర డూప్లికేషన్ ఓట్లను ఏరివేసే వ్యవస్థ ఉందా? అని ఆమె ప్రశ్నించారు. ఒక దేశం, ఒక ఎన్నిక, ఒక ఓటు అనే విధానం ఉండాలని ఆమె డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని టీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. ఇతర దేశాలకు చెందిన వారు మన దేశంలో ఓటు వేయకుండా నిరోధించిన ఎన్నికల సంఘం ఇతర రాష్ట్రాల వారు కొంత మంది రెండు, మూడు రాష్ట్రాల్లో ఓటు వేసినా పట్టించుకోవటం లేదని విమర్శించారు. ఇంటర్ స్టేట్ డూప్లికేషన్ ఓట్లను నియంత్రించకపోతే సర్ తో ప్రయోజనం లేదని ఆమె తేల్చి చెప్పారు.

**7 వేల మంది ఓటర్లు ఏమయ్యారు..?**

బోధన్ లో 7 వేల ఓట్లను ఎందుకు తొలగించారని కవిత ప్రశ్నించారు. వారంతా అక్కడి నుంచి తరలి వెళ్లారా? లేక చనిపోయారా? ఎన్నికల సంఘం కారణం చెప్పడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక నియోజకవర్గంలో 2 శాతానికి మించి ఓట్లు తొలగించాలంటే ఎవరివైతే ఓట్లు తొలగిస్తారో వారికి మూడు సార్లు నోటీసులు ఇవ్వాలనే నిబంధన ఈసీ రూల్స్ లోనే ఉందని గుర్తు చేశారు. 7 వేల ఓట్లు అంటే అవి ఒక అభ్యర్థి విజయాన్ని నిర్ణయించే పెద్ద మొత్తంలో ఓట్లని చెప్పారు.

**కొడంగల్ లో అక్రమంగా 33 వేల ఓట్లు**

అన్ని నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి ఉందా? అని తెలుసుకునేందుకు కొడంగల్ నియోజకవర్గంలో జాబితాను తనిఖీ చేస్తే ఆశ్చర్యపోయే విషయాలు వెలుగు చూశాయని కవిత తెలిపారు. 2018 నుంచి 2023 నాటి ఎన్నికల వరకు కొడంగల్ లో 30 వేల కొత్త ఓట్లు వచ్చి చేరాయని చెప్పారు. అక్కడ దాదాపుగా 22 వేలకు పైగా ఓట్లు డూప్లికేట్ ఉన్నాయని తాము గుర్తించినట్టు తెలిపారు. అవి కాకుండా కర్ణాటకకు చెందిన సెడం నియోజకవర్గంలోని 11 వేల ఓట్లు కొడంగల్ నియోజకవర్గంలో రిజిస్టర్ అయి ఉన్నాయని విస్మయం వ్యక్తం చేశారు. అంటే దాదాపుగా 33 వేల ఓట్లు అక్రమంగా ఉంటే అక్కడ 800 ఓట్లు మాత్రమే తొలగించారని చెప్పారు. రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో 32 వేల ఓట్ల మెజార్టీ తో గెలిచారని కవిత గుర్తు చేశారు. అంటే డూప్లికేషన్, పక్క రాష్ట్రం ఓట్లతోనే ఆయన గెలిచినట్టు స్పష్టంగా అర్థమవుతోందన్నారు. ఈ విషయంలో రేవంత్ రెడ్డికి ఎన్నికల సంఘం అనుకూలంగా వ్యవహరించిందా? అనే అనుమానాన్ని కవిత వ్యక్తం చేశారు. అదే విధంగా లక్ష ఓట్ల వరకు కొడంగల్ లో మోడిఫికేషన్ జరగటం కూడా అనుమానాలకు తావిస్తోందన్నారు. తెలంగాణ ఎన్నికలకు కర్ణాటక నుంచి డబ్బు మాత్రమే కాకుండా ఓట్లు కూడా ట్రాన్స్ ఫర్ చేశారా అంటూ ఆమె సందేహం వ్యక్తం చేశారు.సర్ ప్రక్రియ వల్ల ప్రయోజనం ఉండాలంటే ప్రధానంగా ఇంటర్ స్టేట్ డూప్లికేషన్ ఓట్లను తొలగించాలని కవిత సూచించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మన దేశంలో ఇతర దేశస్తులకు ఓట్లు ఉండవద్దని చెప్పడాన్ని తాము స్వాగతిస్తున్నామని చెప్పారు. కానీ ఒక వ్యక్తికి రెండూ మూడు రాష్ట్రాల్లో ఓటు ఉండొచ్చా? అని ప్రశ్నించారు. నటుడు ప్రకాశ్ రాజ్ కు రెండు, మూడు రాష్ట్రాల్లో ఓటు హక్కు ఉంటే వాటిని తొలగించేందుకు ఏడేండ్లు పట్టిందని గుర్తు చేశారు. ఓటరు నమోదు ప్రక్రియ, సంబంధిత సమస్యలకు సంబంధించి సర్ అనేది శాశ్వత పరిష్కారం కావాలని కవిత అభిప్రాయపడ్డారు. సర్ కోసం సాధారణంగా ఈ ఏడాది జనవరి 1 నుంచి రిఫరెన్స్ పాయింట్ తీసుకోవాల్సి ఉండగా ఈసీ మాత్రం గతేడాది జనవరి 1 నుంచి రిఫరెన్స్ పాయింట్ తీసుకుందని తప్పుపట్టారు. ఈ ఏడాదిన్నరలో చాలా నియోజకవర్గాల్లో వేల కొద్దీ ఓట్లు తొలగించారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ఈసీ దృష్టి పెట్టాలని కవిత కోరారు. ఒక కుటుంబానికి చెందిన ఓట్లు ఒకే బూత్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాము లేవనెత్తిన అన్ని అనుమానాలను ఈసీ నివృత్తి చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# పలు కాలనీలలో పర్యటించి సమస్యలను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలలో డ్రైనేజీ మరియు మంజీరా వాటర్ కు సంబంధించిన సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ కాలనీలలో పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజ్ లైన్ కొన్ని చోట్ల జామ్ అయ్యి ఇబ్బందిగా ఉందని వెంటనే సిల్ట్ ను శుభ్రం చేసి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. అదేవిధంగా డ్యామేజ్ అయ్యిన మ్యాన్ హోల్స్ మూతలను కొత్తవి మార్చేలా చర్యలు తీసుకుంటామని తెలియచేశారు. కాలనీలో రెండు బ్లాక్ లకు మంజీరా వాటర్ ప్రెజర్ రావడంలేదని కాలనీ వాసులు తెలుపగా సమస్యను శేరిలింగంపల్లి శాసనసభ్యులు పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ దృష్టికి మరియు జలమండలి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోపాల్, పాండుగౌడ్, యాదగిరి, రాజుగౌడ్, అనిత, లింగమ్మ, రోహిణి, అంజమ్మ, శిరీష, కావ్య, మల్లీశ్వరి, వెంకటేష్, రాజు, నరసింహ, శ్రీనివాస్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం – నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రైతు భరోసా' వానాకాలం--2026 వాయిదా తొలి విడత నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు హైదరాబాద్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డి పల్లి లోని రైతు వేదిక లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సంగారెడ్డి టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి మరియు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ విడతలో భాగంగా సంగారెడ్డి జిల్లాలో 2 ఎకరాల వరకు వ్యవసాయ భూమి కలిగిన 2,42,753 మంది అర్హులైన చిన్న, సన్నకారు రైతులకు రూ.125.83 కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధులు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయి.ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, వానాకాలం సాగు పనులు మొదలవుతున్న తరుణంలో రైతులకు పెట్టుబడి సాయం అందించడం హర్షణీయమన్నారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ఈ నిధులు జిల్లాలోని రైతులకు ఎంతో ఆసరాగా నిలుస్తాయని ఆమె పేర్కొన్నారు.పారదర్శకంగా నిధుల జమ: జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అర్హులైన 2.42 లక్షల మందికి పైగా రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ అవుతున్నాయని తెలిపారు. అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని, రైతులు ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, జిల్లా స్థాయి అధికారులు, వ్యవసాయ శాఖ ప్రతినిధులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిగాచీ పరిశ్రమ పేలుడు మృతులకు సంపూర్ణ నష్టపరిహారం చెల్లించాలి- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




**ఇంద్రధనస్సు దినపత్రిక పటాన్ చెరు న్యూస్ జూలై 1** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సిగాచి దుర్ఘటన జరిగి ఏడాది గడిచిన నేటి వరకు మృతుల కుటుంబాలకు పూర్తి నష్టపరిహారం అందించడంలో పరిశ్రమ యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యాయని.. ఇది అత్యంత దుర్మార్గమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా దుర్ఘటన స్థలం సాక్షిగా మృతి చెందిన ప్రతి కార్మికుడి కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం అందిస్తున్నామని ప్రకటించిన.. నేటి వరకు అమలు కాకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. మృతి చెందిన కార్మికుల కుటుంబాలతో పాటు బాధితులకు సంపూర్ణ న్యాయం చేయకపోతే భారత రాష్ట్ర సమితి తరపున ప్రజా క్షేత్రంలో నిరంత పోరాటాలు చేస్తూనే ఉంటామని హెచ్చరించారు.సిగాచి దుర్ఘటన జరిగి నేటితో ఏడాది గడిచిన సందర్భంగా.. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం బిపిఎల్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో..మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. గత సంవత్సరం జూన్ 30వ తేదీన సిగాచి పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాదంలో ఘటనలో 54 మంది మృతి చెందగా..8 మంది ఆచూకీ తెలియకపోవడంతో పాటు 40 మంది తీవ్రంగా గాయపడి నేటికి నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుమారుడుని కోల్పోయిన తల్లిదండ్రులు.. భర్తను కోల్పోయిన భార్య.. తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు బాధలు వర్ణనాతీతమని అన్నారు.పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యం మూలంగా జరిగిన ఘటనలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి అత్యంత దారుణంగా తయారైందని దుయ్యబట్టారు. ఘటన జరిగిన ఆరు నెలల అనంతరం ఒకరిని మాత్రమే అరెస్టు చేసి యాజమాన్యానికి బంటుగా ప్రభుత్వం మారిందని విమర్శించారు. ప్రమాద స్థలం సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మృతి చెందిన ప్రతి కార్మికుడి కుటుంబానికి కోటి రూపాయలు ఇస్తామని మీడియా ముఖంగా ప్రకటించి నేటికి ఏడాది గడిచిన అమలు కాకపోవడం ప్రభుత్వ వైఖరికి అద్దం పడుతోందని విమర్శించారు. తమకు న్యాయం చేయాలంటూ బాధితుల కుటుంబాలు ప్రభుత్వ కార్యాలయాలు,. పరిశ్రమ యాజమాన్యాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్న కనికరం చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల కోసం పోరాడుతున్న వారిని విమర్శించడం తప్ప బాధితులకు న్యాయం చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి రూ.60 లక్షల పరిహారం అందించామని చెబుతున్నది అసత్యమని, సెబీలో రూ.118 కోట్ల పరిహారం చెల్లించాల్సి ఉందని వెల్లడించారని గుర్తుచేశారు. బిఆర్ఎస్ పార్టీ ఒత్తిడి కారణంగానే ప్రభుత్వం రూ.25 లక్షల పరిహారం ఇచ్చిందని, బాధిత కుటుంబాల పట్ల ప్రభుత్వానికి కనికరం లేదని మండిపడ్డారు.మృతుల కుటుంబాలకు నివాళి అర్పించేందుకు సమావేశం ఏర్పాటు చేసుకుంటామంటే అనుమతించకపోవడం ప్రభుత్వ దుర్మార్గ వైఖరికి అర్థం పడుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం పూర్తిగా చెల్లించడంతోపాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, జీవితాంతం పెన్షన్ అందించాలని ఎమ్మెల్యే జిఎంఆర్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారత రాష్ట్ర సమితి తరపున నిరంతర పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గో బ్యాక్ డంపింగ్ యార్డ్


**రంగారెడ్డి వాస్తవ తెలంగాణ** 'డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలి, ఈ ప్రాంత ప్రజలను కాపాడాలి.. గో బ్యాక్ డంపింగ్ యార్డు' అంటూ బాధితులు ఆందోళన బాట పట్టారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బండరావిరాల గ్రామ పరిధిలో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డు (ఎకో టౌన్ ప్రాజెక్టు)కు వ్యతిరేకంగా సోమవారం బండరావిరాల గ్రామ సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 15 గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో తరలివచ్చి రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా ప్రజలు డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన చేశారు. ఈ ఆందోళనకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు మద్దతు తెలిపారు. బీఆర్ఎస్, సీపీఐ(ఎం), సీపీఐ తదితర పార్టీలకు చెందిన స్థానిక నాయకులు రాజకీయాలకు అతీతంగా ప్రజల పక్షాన నిలిచారు. కాగా, నిరసనకారులు ఒక్కసారిగా కలెక్టర్ కార్యాలయం లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినా నిరసన కారులు కలెక్టరేట్‌లోకి ప్రవేశించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి పిలుపుతో నిరసనకారుల బృందం ఆయనకు వినతి పత్రం అందజేసి, తమ సమస్యను విన్నవించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, పార్టీ నాయకులు క్యామా మల్లేష్, కమ్యూనిస్టు పార్టీల నాయకులు మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే డంపింగ్ యార్డు ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, అవసరమైతే వేలాది మంది ప్రజలతో కలిసి సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడం సరికాదన్నారు. బండరావిరాల, చిన్నరావిరాల, పిల్లాయిపల్లి, బాచారం, పెద్దగూడెం తదితర గ్రామాల ప్రజలు ఇప్పటికే మూసీ కాలుష్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పుడు మరోసారి డంపింగ్ యార్డు భారాన్ని మోపడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనింగ్ జోన్ కారణంగా నష్టపోయిన బాధితులకు తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నరావిరాల సర్పంచ్ పబ్బత్ బాలకిషన్ గౌడ్, పిల్లాయిపల్లి సర్పంచ్ పెరుమాళ్ల మహాలక్ష్మి దానయ్య, దేశముఖి సర్పంచ్ దుర్గం జంగయ్య యాదవ్, జగత్‌పల్లి సర్పంచ్ ఇట్టమోని మహేష్ యాదవ్, పెద్దగూడెం సర్పంచ్ నర్సిరెడ్డి, కవాడిపల్లి సర్పంచ్ కొలను ప్రసన్నలక్ష్మి రవీందర్ రెడ్డి, బలిజగూడ సర్పంచ్ కొప్పు మాధవి నవీన్, మాజీ సర్పంచ్‌లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి కరుణతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**చెల్మెడ కమాన్ వద్ద శ్రీ రేణుక ఎల్లమ్మ--జమదగ్ని మహర్షి కళ్యాణ మహోత్సవం. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి..**







**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ ప్రతినిధి :-** శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో సుభిక్షంగా జీవించాలని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు.మెదక్ జిల్లా నిజాంపేట మండలంలోని చెల్మెడ కమాన్ వద్ద శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి--జమదగ్ని మహర్షి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ మహోత్సవంలో మాజీ డిప్యూటీ స్పీకర్ ఏం పద్మా దేవేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహంతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షించారు. అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రతి కుటుంబంపై ఉండాలని, రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని, యువతకు ఉపాధి అవకాశాలు పెరగాలని, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ప్రార్థించినట్లు తెలిపారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంలో గ్రామీణ దేవాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు సామాజిక ఐక్యతకు దోహదపడతాయని అన్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామం సుఖశాంతులతో, పచ్చని పంటలతో కళకళలాడాలని ఎల్లమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పద్మా దేవేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,రామాయంపేట పిఎసిఎస్ చైర్మన్ చంద్రం,చల్మెడ మాజీ ఎంపీటీసీ నంద్యాల.బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ బిజ్జా సంపత్, నాయకులు రంజిత్ గౌడ్,నాయిని లక్ష్మణ్, పున్న. వెంకట స్వామి,వెల్దుర్తి. శ్రీకాంత్,ఆకుల లక్ష్మి నారాయణ, బాజా కృష్ణ,రాగుల బాబు,రాగుల రాజు, గౌడ సంఘం సభ్యులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇలాంటి బోర్డులు పెట్టి ఉంటే 20 కోట్ల భూములు ప్రభుత్వానికి ఉంటుండే..






**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్..** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పెద్ద శంకరంపేట తిరుమలాపూర్ గ్రామ శివారులో ఎర్రకుంట,అసైన్డ్ భూములను గుర్తించి ప్రభుత్వం, అధికారులు ఫెన్సింగ్ బోర్డులు ఏర్పాటు చేసి ఉంటే కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూమి ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉపయోగించే అవకాశం ఉండేది. కానీ ఎటువంటి నేమింగ్ బోర్డలు ఏర్పాటు చేయకపోవడంతో అక్రమార్కులు అసైన్డ్ ల్యాండ్స్ ను పూర్తిగా తమ సొంత భూమిలా వ్యవహరిసస్తా కబ్జా చేస్తున్నారు.ఇంత జరిగిన తర్వాత ప్రస్తుతం అధికారులు అసైన్ ల్యాండ్లపై ఎలాంటి యాక్షన్ తీసుకోవాలని చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం భూమిపై కన్నేసిన బడా బాబులు పథకం ప్రకారం కాజేశాడు. అసైన్డ్ భూమికి కబ్జా చేసి అమ్మేసి గుట్టు చప్పుడు కాకుండా ఇల్లు నిర్మించారు. కాళీ జాగా కనిపిస్తే చాలు అక్రమా ర్కులు కబ్జా చేస్తున్నారు. రాజకీయ అండ ఉంటే ఏకంగా ఏదైనా ఆక్రమించేస్తున్నారు. పెద్ద శంకరంపేట తిరుమలాపూర్లో సుమారు 30 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించారు. ఏకంగా ఖాళీ ప్లాట్లకు ఇంటి నంబర్లు వేసి ప్లాట్లు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కొక్క ప్లాట్... పైనే "పైనే విక్రయిస్తున్నారని సమాచారం. దాదాపు 50 పైగా ఫ్లాట్లు విక్రయించి సొమ్మే చేసుకున్నారు. కోట్లల్లో రూపాయిలు వసూలు చేశారని ఆరోపణలు వినిపిస్తు న్నాయి. కొనుగోలు చేసిన వారు కొందరు అడుగు ముందుకేసి పక్క ఇల్లు కూడా నిర్మించుకున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు ఏమి చేస్తున్నారనేగా మీ అనుమానం. ఈ వ్యవహారంలో అధికారులు పూర్తిగా పాత్ర అండదండలతో డూప్లికేట్ రిజిస్ట్రేషన్ చేసి అంటగట్టారు. మెదక్ జిల్లా కలెక్టర్ స్పందిస్తే గాని గాని అసలు దొంగలు ఎవరో తెలుస్తుంది. వేగంగా అభివృద్ధి చెందిన పెద్ద శంకరంపేట పట్టణం ఆనుకొని ఉన్న తిరుమలాపూర్ పక్కనే హైవే వెళ్లడంతో అసైన్డ్ భూమి పై అక్రమార్కుల కన్ను పడింది. ఎలాగైనా భూములను కాజేయాలని ఆలోచనలోనే అధికారులతో కుమ్ముకై భూమిని తప్పుడు దృవపత్రాలతో సృష్టించి విక్రయించారు. అసైన్డ్ భూములు కబ్జాకు గురవుతున్నాయని కలెక్టర్ కు, డీఎల్పిఓ.డీపీఓ,ఇరిగేషన్ అధికారులకు ప్రభుత్వ భూమికి కబ్జాకు గురవుతుందని ఎన్ని మార్లు తెలిపిన పట్టించు కోవడం లేదన్నారు. స్వయంగా కలెక్టర్ పెద్ద శంకరం పేటకు వచ్చినప్పటికీ ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ భూమిని వెంటనే కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుని చుట్టూ కంచె వెయ్యాలని తెలిపిన అధికారుల నిర్లక్ష్యం వలన ఇప్పటివరకు దాన్ని పట్టించు కున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమార్కులపై చర్యలు తీసుకొని కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కాపాడాలని శంకరంపేట ప్రజలు కోరుతున్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం: కూన శ్రీశైలం గౌడ్

**-నివాసంలో ప్రజల నుంచి వినతిపత్రాల స్వీకరణ**
**-సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ**
**-శుభకార్యాల ఆహ్వాన పత్రికలు అందజేసిన నాయకులు, ప్రజలు**
**-వినతులు, ఆహ్వానాలతో సందడిగా మాజీ ఎమ్మెల్యే నివాసం**





**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్‌ను వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, నాయకులు మంగళవారం ఆయన నివాసంలో కలిసి పలు ప్రజా, సామాజిక సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలు సమర్పించిన ప్రతి వినతిపత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన కూన శ్రీశైలం గౌడ్, సమస్యలను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండటం, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం తన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు తమ కుటుంబాల్లో జరగనున్న శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను మాజీ ఎమ్మెల్యేకు అందజేసి, కార్యక్రమాలకు హాజరై ఆశీర్వదించాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన కొలన్ హన్మంత్ రెడ్డి

-బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి సమగ్రంగా నమోదు చేపట్టాలి
-18 ఏళ్లు నిండిన యువత కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలి
-ఎన్యుమరేషన్ ఫారాలను సక్రమంగా నింపి అందజేయాలని విజ్ఞప్తి
-ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని వ్యాఖ్య





**కుత్బుల్లాపూర్, వస్తావా తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 295వ డివిజన్ బౌరంపేట్ పరిధి ఇందిరమ్మ కాలనీలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మంగళవారం బూత్ లెవెల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బీఎల్ఓలతో మాట్లాడుతూ, ఓటరు నమోదు ప్రక్రియను ఇంటింటికీ వెళ్లి పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఓటరు జాబితాలో ఖచ్చితత్వం ఉండే విధంగా అవసరమైన వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. ప్రజలు బీఎల్ఓలు అందజేస్తున్న ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి వివరాలతో సక్రమంగా నింపి తిరిగి సమర్పించాలని హన్మంత్ రెడ్డి కోరారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్న ఆయన, ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదు అయ్యేలా బాధ్యతతో వ్యవహరించాలని, ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపడతామన్న కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**బౌరంపేట్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బౌరంపేట్ పరిధి ఇందిరమ్మ కాలనీలో మహిళలు బతుకమ్మ వేడుకలు నిర్వహించుకునేందుకు కేటాయించిన గ్రౌండ్‌ను పునరుద్ధరించి, అక్కడ శాశ్వత షెడ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని కోరారు. గ్రౌండ్‌లో కొందరు అనధికారికంగా షెడ్లు నిర్మించి వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తుండటంతో మహిళలు బతుకమ్మ వేడుకలు నిర్వహించుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన కొలన్ హన్మంత్ రెడ్డి మంగళవారం సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బతుకమ్మ వంటి సాంప్రదాయ పండుగల నిర్వహణ కోసం కేటాయించిన స్థలాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గ్రౌండ్‌పై ఉన్న ఆక్రమణలను తొలగించి తిరిగి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావడానికి సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే మహిళలు, స్థానిక ప్రజలకు ఉపయోగపడే విధంగా అక్కడ షెడ్ ఏర్పాటు చేయించే అంశాన్ని కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇందిరమ్మ కాలనీలో నెలకొన్న ఇతర సమస్యలపైనా ఆయన స్పందించారు. వీధి విద్యుత్ దీపాల ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, తాగునీటి సౌకర్యం, పారిశుధ్య నిర్వహణ, అంతర్గత రహదారుల అభివృద్ధి తదితర మౌలిక వసతుల కల్పనకు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ వాసులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ఇతరులు పాల్గొన్నారు.



# మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ

-మహాదేవపురం డివిజన్‌లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమం
-ముఖ్య అతిథిగా పాల్గొన్న డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్
-ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు పిలుపు
-పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ నాయకులు





**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** గాజులరామారం సర్కిల్ పరిధిలోని మహాదేవపురం డివిజన్ (దేవేందర్ నగర్)లో అక్షర జ్యోతి మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్--మల్కాజ్గిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మహిళా సంఘాల సభ్యులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సామాజికంగా మరింత అభివృద్ధి చెందాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఉపాధి ప్రోత్సాహక కార్యక్రమాలు తదితర సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అక్షర జ్యోతి మహిళా సమైక్య అధ్యక్షురాలు ఎన్. పూలమ్మతో పాటు జ్యోతి, రామలక్ష్మి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు యం. సాగర్, దంపనబోయిన శ్రీనివాస్, శివప్ప, నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, డాన్ శీను, ఋషి, శ్రీకాంత్ రెడ్డి, భాస్కర్, సాగర్, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీలు

-131వ డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాల పరిశీలన
-అర్హులైన ప్రతి ఓటరు పేరు నమోదు కావాలని అధికారులకు సూచనలు
-సహాయ కమిషనర్, జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించిన నాయకులు
-ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు కీలకమని అవగాహన






**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 131వ డివిజన్‌లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ--2026 కార్యక్రమాన్ని మంగళవారం సంబంధిత సహాయ కమిషనర్, జీహెచ్ఎంసీ పర్యవేక్షకుడు, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ప్రతినిధులతో కలిసి సీనియర్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర న్యాయ విభాగం కన్వీనర్, మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మొహమ్మద్ జాకీర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాల ధృవీకరణ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు కావడంతో పాటు, వివరాల్లో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అధికారులు, సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పూర్తిగా పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించబడకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటు వివరాలను తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు కీలక పాత్ర పోషిస్తుందని, అందరూ ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

-బాచుపల్లి ఎమ్మార్వోకు సీఐటీయూ వినతిపత్రం
-సంక్షేమ పథకాలను ప్రైవేట్ బీమా కంపెనీలకు అప్పగించవద్దని డిమాండ్
-జీఓ నెం.12ను వెంటనే రద్దు చేయాలని విజ్ఞప్తి
-సీఎస్‌సీ హెల్త్ టెస్టుల పేరుతో సంక్షేమ నిధుల దుర్వినియోగమని ఆరోపణ
-సహజ మరణ పరిహారాన్ని రూ.5 లక్షలకు పెంచాలని డిమాండ్
-60 ఏళ్లు నిండిన కార్మికులకు నెలకు రూ.6 వేల పింఛన్ ఇవ్వాలని విజ్ఞప్తి
-సమస్యలు పరిష్కరించకపోతే పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరిక



**బాచుపల్లి, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో బాచుపల్లి మండల ఎమ్మార్వో వాణి రెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ బాచుపల్లి మండల కన్వీనర్ రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ, తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రైవేట్ బీమా కంపెనీలకు అప్పగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఇందుకు సంబంధించిన జీఓ నెం.12ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు ద్వారానే కార్మికులకు అన్ని సంక్షేమ పథకాలు అందించాలని, సీఎస్‌సీ హెల్త్ టెస్టుల పేరుతో కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా సంక్షేమ నిధులు వృథా చేస్తున్నారని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించి నిధులు విడుదల చేయాలని కోరారు. సహజ మరణ పరిహారాన్ని రూ.5 లక్షలకు పెంచాలని, 60 సంవత్సరాలు పూర్తిచేసుకున్న భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ.6 వేల పింఛన్ అందించాలని, అర్హులైన కార్మికులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. జూలై 22, 2025న ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెం.12 ద్వారా ప్రమాద మరణం, సహజ మరణం, శాశ్వత, పాక్షిక అంగవైకల్య పథకాలను ప్రైవేట్ బీమా సంస్థల ద్వారా అమలు చేయాలని నిర్ణయించిందని పేర్కొన్నారు. అనంతరం ట్రెయిల్ బ్లేజర్ బ్రోకర్స్ సంస్థ ద్వారా వందల కోట్ల రూపాయలను ప్రైవేట్ బీమా కంపెనీలకు బదిలీ చేశారని ఆరోపించారు. కేంద్ర చట్టాలు, రాష్ట్ర సంక్షేమ బోర్డు నిబంధనలను ఉల్లంఘిస్తూ ఈ చర్యలు చేపట్టడం కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధమని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు, ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకుడు వెంకట్రాజ్యం, మండల నాయకులు పి. భాస్కర్, పి. స్వామి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరంగా ఉచిత వైద్య శిబిరం

-మగ్దమ్‌నగర్‌లో ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ
-శిబిరాన్ని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్
-స్వచ్ఛంద సంస్థ, వైద్యుల సేవలను అభినందించిన మాజీ కార్పొరేటర్
-వందలాది మంది ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన వైద్య బృందం



**జగద్గిరిగుట్ట, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దమ్‌నగర్‌లో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ నివాస కార్యాలయం వద్ద జీఎల్ఆర్ఏ ఇండియా ఆధ్వర్యంలో, మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రి వైద్యుల బృందం సహకారంతో నిర్వహించిన ఈ శిబిరాన్ని మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిరుపేదలు అధికంగా నివసించే బస్తీల్లో తరచూ ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం వల్ల అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స అందించేందుకు వీలు కలుగుతుందని అన్నారు. శిబిరం నిర్వహించిన జీఎల్ఆర్ఏ ఇండియా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు, సహకరించిన మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రి వైద్యుల బృందానికి ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. వైద్యుల బృందం మాట్లాడుతూ రక్తపోటు, మధుమేహం పరీక్షలతో పాటు వైరల్ జ్వరాలు, దగ్గు, జలుబు, గొంతు నొప్పి, కీళ్ల నొప్పులు తదితర సాధారణ ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్లు డా. సంజయ్ కుమార్, డా. సౌజన్య, స్నేహ, శివాని పాల్గొన్నారు. అలాగే మాజీ అధ్యక్షుడు రుద్రా అశోక్, మల్లేష్ గౌడ్, కొలుకుల జైహింద్, వేణు యాదవ్, పాపిరెడ్డి, సీహెచ్ దాసు, ప్రభాకర్, హనుమంతు, విట్టల్ గౌడ్, రాయి రాజేష్, సునీల్ రెడ్డి, సంపత్ రెడ్డి, జై మల్లేష్, సబిత, ఉమారాణి, సతీష్ తదితరులు పాల్గొని శిబిరం విజయవంతానికి సహకరించారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు మెరుగైన సేవలు

## అందించాలి - మున్సిప్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్



**గుమ్మడిదల వాస్తవ తెలంగాణ న్యూస్** గుమ్మడిదల మండల నూతన ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన అరుణ్ కుమార్ గౌడ్‌ను మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ పాలకవర్గం ఘనంగా సన్మానించారు. ఎస్ఐకి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని కోరారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తూ పోలీసు శాఖపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంచేలా పనిచేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, పోలీసు శాఖ సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధితో పాటు ప్రశాంత వాతావరణం నెలకొంటుందని, మున్సిపాలిటీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యా, వార్డు కౌన్సిలర్లు ఆకుల మాధవి, మేడిపల్లి మురళి, సురభి కుమార్ గౌడ్, చూర్ణం చక్రపాణి, బెంబడి సంజీవరెడ్డి, ఆర్ల కిషన్, నాయకులు వెంకట్రాంరెడ్డి, ఆకుల సత్యనారాయణ, మద్ది శేఖర్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, చప్పటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గీతం విద్యార్థిని నివేదితకు గాంధీ ఫెలోషిప్



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ** ప్రతిష్టాత్మక గాంధీ ఫెలోషిప్ ప్రోగ్రామ్ నకు, గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఎం.ఏ. ఎకనామిక్స్ విద్యార్థిని ఆర్. నివేదిక ఎంపికైంది. ఈ విషయాన్ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయ వర్గాలు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించాయి. న్యూఢిల్లీలోని పిరమల్ ఫౌండేషన్ అందించే, జాతీయంగా గుర్తింపు పొందిన నాయకత్వ కార్యక్రమం ఇదని, సామాజిక పరివర్తనకు కట్టుబడి ఉన్న యువతలో మార్పును ప్రోత్సహిస్తుందని వివరించారు. గాంధీ ఫెలోషిప్ అనేది 23 నెలల పాటు సాగే ఒక పరివర్తనాత్మక నాయకత్వ ప్రయాణమన్నారు. ఇది యువ నాయకులను క్షేత్రస్థాయిలో పనిచేసేలా శక్తివంతం చేయడానికి, భారతదేశం అంతటా ప్రభుత్వ వ్యవస్థలను బలోపేతం చేయడానికి దోహదపడేలా రూపొందించినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమం నాయకత్వ అభివృద్ధి, వ్యక్తిగత ఎదుగుదల, సామాజిక ప్రభావాన్ని ఏకీకృతం చేసే ఒక ప్రత్యేక వేదికను అందిస్తుందన్నారు. ఇది ఫెలోలు సమాజానికి సేవ చేస్తూ, వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరిస్తూ, లోతైన ఆత్మపరిశీలన పొందేందుకు వీలు కల్పిస్తుందని తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక ఫెలోషిప్ నకు నివేదిత ఎంపిక కావడం, సామాజిక మార్పు, సమాజ భాగస్వామ్యం, బాధ్యతాయుతమైన నాయకత్వం పట్ల ఆమెకున్న అంకితభావాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ఆమె సాధించిన ఈ విజయం, గీతంలో పెంపొందించిన సానుభూతి, సేవ, శ్రేష్ఠత వంటి విలువలకు నిదర్శనంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ అద్భుతమైన విజయం సాధించినందుకు విశ్వవిద్యాలయ నాయకత్వం నివేదితను అభినందించడమే గాక, ఆమె ఈ ఫెలోషిప్ ద్వారా అర్థవంతమైన సేవలు అందిస్తూ, సమర్థవంతమైన నాయకురాలిగా ఎదుగుతుందని విశ్వాసం వ్యక్తపరిచినట్టు తెలియజేశారు. అభ్యాసం, నాయకత్వం, సమాజ సేవతో కూడిన ఈ స్ఫూర్తిదాయకమైన ప్రయాణంలో నివేదిత మరిన్ని విజయాలు సాధించాలని గీతం నాయకత్వం ఆకాంక్షించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

